జై జై గణేశా..

జయములివ్వు బొజ్జ గణేశా!


స్పింగ్‌ఫీల్డ్ కాలనీ ప్రకృతి రెసిడెన్సిలో..


కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ల సమీపంలోని వినాయక మండపంలో భక్తులు


వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో మట్టి వినాయకుడి వద్ద పూజల్లో పాల్గొన్న స్థానిక మహిళలు

వినాయక చవితి పండగను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో సోమ, మంగళవారాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఇళ్లల్లో, మండపాలల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేకంగా అలంకరించారు. పూలు, పండ్లు, పత్రిల మధ్య వినాయకుడు దర్శనమిచ్చారు. గణనాథుడికి ఇష్టమైన కుడుములు, పిండితో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. బస్తీలు, కాలనీల్లో ఎటు చూసిన భక్తిగీతాలతో గణేశ్ మండపాలు కనిపించాయి. జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ నామస్మరణతో మండప పరిసరాలు మార్మోగాయి. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మండపాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

– కుత్బుల్లాపూర్


బీహెచ్‌ఈఎల్ కాలనీలో పూజల్లో పాల్గొన్న శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్


శంభీపూర్ గ్రామంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దంపతులు


గాజులరామారంలో వినాయక మండపంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నాయకులు


భౌరంపేట్ శిఖర స్కూల్‌లో దేవుళ్ల వేషధారణలో విద్యార్థులు


సాయిబాబానగర్‌లో పూజలు


కుత్బుల్లాపూర్ వేణుగోపాల్‌స్వామి ఆలయంలో వినాయకుడి వద్ద బీఆర్‌ఎస్ నేత కేఎం ప్రతాప్ పూజలు


జీడిమెట్ల గ్రామంలో నెలకొల్పిన గణనాదుడి వద్ద పూజలు


కొంపల్లిలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సన్న కవిత


దత్తాత్రేయనగర్‌లో పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి


గాయత్రినగర్‌లో జరిగిన గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్


గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు, పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు


షాపూర్‌నగర్ హెచ్‌ఎంటీ సొసైటీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న నాగిళ్ల శ్రీను తదితరులు


సూరారం కాలనీ నర్సింహబస్తీలో అన్నదానం నిమిత్తం రూ.50వేల చెక్కును అందజేస్తున్న దొంతిరి నరసింహారెడ్డి


నందానగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్

నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి

- జోనల్ కమిషనర్ మమత

కుత్బుల్లాపూర్: కూకట్‌పల్లి జోనల్ పరిధిలో వినాయక నిమజ్జన సమయంలో చెరువులు, తాత్కాలిక కొలనుల వద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జోనల్ కమిషనర్ మమత అన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం అధికారులతో కలిసి ఆమె నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రగతి నగర్, వెన్నెల గడ్డ ఎన్నా చెరువు, పరికిచెరువు, లింగం చెరువు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాన చెరువుల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేశామన్నారు.

◆ ఉపకమిషనర్లు నాగమణి, మల్లయ్య లతో పాటు సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కృష్ణ చైతన్య, గోవర్ధన్ గౌడ్, వైద్య ఆరోగ్య అధికారులు, రెవెన్యూ, లాండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, బాలానగర్, పేట్ బషీరాబాద్ ఏసీపీలతోపాటు సీఐలు, ఎస్ఐలు, వాటర్ వర్క్స్ అధికారులు, ఆర్ అండ్ బి, స్ట్రీట్ లైట్ విద్యుత్, ఫైర్ స్టేషన్ సిబ్బంది తొమ్మిది రోజుల పాటు అందుబాటులో ఉండే విధంగా ఒక్కో ఏరియాలో పైన పేర్కొన్న అధికారులను బాధ్యులు చేసి ఒక్కొక్కరికి ఒక్కో ఏరియా కేటాయించారు.

◆ మొదటి రోజు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఊరుకునే సమస్య లేదని జోనల్ కమిషనర్ మమత స్పష్టం చేశారు. జంట సర్కిల్లో చెరువులను సందర్శించిన మమత వెంట ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఉపకమిషనర్లు రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


సూరారం కట్టమైసమ్మ చెరువు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జోనల్ కమిషనర్ మమత అధికారులు

క్లుప్తంగా

హైడ్రాలిక్ మంచం అందజేత

జీడిమెట్ల: అపదలో ఉన్నవారికి సహాయ, సహకారం అందించడం చాలా సంతృప్తిని ఇస్తుందని ఏస్.ఆర్.నగర్‌కు చెందిన సుబ్బారావు అన్నారు. సూరారం కాలనీ 60గజాల ప్రాంతానికి చెందిన నరసింహా, శ్రావణిల కుమారుడు సంపత్(16) కాళ్లు, చేతులు పట్టుకోల్పోయి నడవలేని స్థితిలో ఉన్నాడు. సంపత్ కోసం బాలుడి తల్లిదండ్రులకు డబ్బు వెచ్చించి హైడ్రాలిక్ మంచం కొనే ఆర్థిక స్తోమత లేదు. విషయం తెలుసుకున్న విప్లవజ్యోతి అల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు సత్తిబాబు, ఉపాధ్యక్షులు జంగా తాతాజీలు బాలుడికి సహాయం చేసేందుకు ఎస్ఆర్‌నగర్‌కు చెందిన సుబ్బారావును సహాయం చేయాల్సిందిగా కోరారు. దీనికి వెంటనే స్పందించిన అయన సోమవారం సంపత్ కోసం రూ.20వేలతో హైడ్రాలిక్ మంచం కొనుగోలు చేసి వారికి అందజేశాడు. సంపత్ తల్లిదండ్రులు పౌండేషన్ సభ్యులతో పాటు సుబ్బారావుకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ డిక్లరేషన్స్ పోస్టర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరికి చేరేల కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ శాశ్వతకాల ఆహ్వానితులు సుబ్బరామిరెడ్డి అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్లో సోనియా గాంధీ ప్రకటించిన 6 కాంగ్రెస్ డిక్లరేషన్లపై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిక్లరేషన్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ కిట్ల పంపిణీ

రంగారెడ్డినగర్: కష్టపడి చదివితే విద్యార్థులు సాధించలేనిది ఏమీ లేదని కేకేఎం ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నేత కూన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కేకేఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, గడియారం గొడుగులతో కూడిన కట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు నందనం దివాకర్, పరుష వేణు గరిగే శేఖర్, ఏరువ వెంకటరమణ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతాం


డీసీపీ శబరీష్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: పేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీని చేపట్టిందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఈ నెల 21న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రెండో విడత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీని చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని అన్నారు. పేదలకు సొంతింటి సాకారం చేసే దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శబరీష్, ట్రాఫిక్, లాఅండ్ఆర్డర్ పోలీసులు, ఆయా విభాగాల అధికారులు ఉన్నారు.

21న రెండో విడత ఇళ్ల పంపిణీ..

మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఈనెల 21వ తేదీన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో జరగబోయే రెండో విడత డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను ఈరోజు ఎమ్మెల్యే వివేకానంద్ పరిశీలించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 1వ వార్డు ప్రణీత్ ఆంటిలియాలో శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయం పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్లు ఆగం పాండు, కొలన్ వీరేందర్‌రెడ్డి, బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.

◆ శ్రీరామ్ నగర్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సహవాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ గోడి శేఖర్, ప్రెసిడెంట్ జాన్ క్రీస్తు దాస్, సెక్రటరీ సిమోన్ రాజు ఉన్నారు.

◆ సుభాష్ నగర్ డివిజన్ పరిదిలోని సాయిబాబానగర్, కృషి కాలనీ, పుష్పగిరి బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కౌన్సిలర్ రంగ రావు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి, వెంకట్‌స్వామి తదితరులు ఉన్నారు.

ట్రాలీ ఆటోను ఢీ కొన్న కారు

పలువురికి గాయాలు


నుజ్జునుజ్జయిన కారు..


రోడ్డుపై పడిన క్షతగాత్రులు


సుభాష్‌నగర్: వినాయక విగ్రహాన్ని తీసుకువెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ ఆటోను కారు ఢీకొనడంతో ఏడుగురు వ్యక్తులకు తీవ్రగాయాలైన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చంద్రగిరినగర్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున ట్రాలీ ఆటోలో గండిమైసమ్మ నుంచి చంద్రగిరినగర్‌కు గణేశుడి విగ్రహాన్ని తీసుకువెళ్తున్నారు. సూరారం శివాలయం సమీపంలో వేగంగా వచ్చిన కారు అదుపు ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు ఎగిరి రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేఎన్‌ఆర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధి కేఎన్‌ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ మాట్లాడుతూ కేఎన్‌ఆర్ కాలనీ క్రీడా ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ప్రతి రోజు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మొక్కలు నాటి బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలోని ఇటీవల చేపట్టిన ఎస్ఎన్‌డీపీ డ్రైనేజీ నేపథ్యంలో మ్యాన్‌హోళ్లకు మూతలు సరిగా వేయలేదన్నారు. దీంతో వాహనాల రాకపోకలతో అవి పగుళ్ల పడుతున్నాయన్నారు. ప్రధాన రహదారిలో తరచూ డ్రైనేజీ నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, దీనిపై అధికారులు స్పందించాలన్నారు. క్రీడా ప్రాంగణ స్థలాన్ని ఎలాంటి టెండర్లు పిలకుండా స్థానిక ప్రతినిధుల అండదండలతో ప్రైవేట్ వ్యక్తులు నడుపుతున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని పేర్కొన్నారు. వెంటనే టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజు, నాగిశెట్టి శేషారావు, నారాయణ, లైఫ్ లైన్ ఫౌండేషన్ క్రోసూరు తెలంగాణ ఇన్‌చార్జ్ రామారావు, మారుతి, నామన సాయి, ఈశ్వర్‌రెడ్డి, రాజేష్, కిరణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తుల పరిశీలన వేగవంతం

కుత్బుల్లాపూర్: కొత్తగా నమోదు చేసుకున్న ఓటరు దరఖాస్తులను పరిశీలించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఎన్నికల అధికారి పులి సైదులు ఆదేశాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఆయా విభాగాల వారీగా దరఖాస్తులను పంపిణీ చేసి విచారణ ప్రక్రియను చేపట్టారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల్లో సగం వరకు విచారణ పూర్తి చేశారు. మొత్తం 6,39,634 ఓటర్లుగా నమోదు కాగా ఈ దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేసరికి మరికొంత మంది పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం 582 పోలింగ్ కేంద్రాల్లో పురుషులు 3,29,491 కాగా మహిళలు 3,10,015 నమోదు కాగా ఇతరులు 128 మంది ఉన్నారు. 2018సంవత్సరాన్ని పోలిస్తే 2023 ఎన్నికలకు సుమారు లక్షకు పైగా ఓటర్లు పెరిగారు.



మండప ఆర్చ్ వేస్తున్న యువకుడి మృతి

- ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు చేయి తగిలిన వైనం
- విద్యుదాఘాతంతో కిందపడిపోయిన యువకుడు
- ఆస్పత్రికి తరలించేలోపే మృతి

జగద్గిరిగుట్ట: ప్రమాదవశాత్తు చేయి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో ఓ వ్యక్తి మృత్యువాత పడిన సంఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ క్రాంతికుమార్ వివరాల ప్రకారం.. గాజులరామారం మహాదేవపురంకు చెందిన గాండ్ల రాములు కుమారుడు గాండ్ల మల్లేష్(26) అపార్ట్‌మెంట్స్‌లోని గణేష్ మండపాల వద్ద అర్చెస్ (డిజైన్) పనులు చేస్తుంటాడు. సోమవారం రోజున తత్వా అవెన్యూ అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గణేష్ మండపంలో ఆర్చ్ వేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మల్లేష్ చేయి ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురైన మల్లేష్ అక్కడే కిందపడిపోయాడు. ఇది గమనించిన మల్లేష్ భార్య విషయాన్ని తన మామ రాములుకు తెలిపింది. మల్లేష్‌ను వెంటనే గాజులరామారంలోని యూఎంసీసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్ మల్లేష్ అప్పటికే మృతిచెందినట్లు తెలిపాడు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టిన టిప్పర్

ఇద్దరికి తీవ్ర గాయాలు


ప్రమాదంలో ధ్వంసమైన టీవీఎస్ వాహనం

కుత్బుల్లాపూర్: టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టింది. త్రీవ గాయాలై ఇద్దరు యువకులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర ప్రాంతానికి చెందిన రవీందర్ బిష్ణోయ్(26), అభిషేక్ బిష్ణోయ్(19)లు రెండేళ్లుగా మేడ్చల్‌లోని మిర్గా ఫైన్ కెమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో విధులు ముగించుకుని టీవీఎస్ ఎక్సల్ (టీఎస్ 08 జెఎస్ 7915)పై మేడ్చల్ నుంచి దూలపల్లికి వస్తుండగా అయోధ్యనగర్ చౌరస్తాలో (టీఎస్ 07 యూఎఫ్ 4567) గల టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో టీవీఎస్ వాహనం పూర్తిగా ధ్వంసం అయ్యింది. రవీందర్, అభిషేక్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పొదల్లో పేకాడుతున్న నలుగురి అరెస్టు

కుత్బుల్లాపూర్: చెట్ల పొదల్లో పేకాడుతున్న నలుగురు వ్యక్తులను పేట్‌బషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన మహేష్, షాదుల్, విపుల్, దూలపల్లికి చెందిన ఉత్తమ్‌లు మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో మైసమ్మగూడ చెరువు పక్క చెట్ల పొదల్లో పేకాడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించగా నలుగురు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.16,130 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి


మృతిచెందిన యాదమ్మ

జీడిమెట్ల: ఓ గుర్తుతెలియని యాచకురాలు మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డులో ఓ వృద్ధురాలు పడిపోయి ఉందని విక్రమ్‌రాజు అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. అక్కడకు చేరుకున్న పోలీసులు చుట్టు పక్కల వాకబు చేయగా సదరు వృద్ధురాలి పేరు యాదమ్మ(65) అని గుళ్ల వద్ద భిక్షాటన చేస్తుందని తెలిసింది. ఆమెకు ఒక్క కొడుకు ఉంటాడని తెలిపారు. పోలీసులు కొడుకు కోసం గాలించగా ఎక్కడ కనబడలేదు. దీంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఎవరైనా తెలిసిన వారు ఉంటే జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.